
మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 51 | బుధవారం | 23 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై విచారం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్




2లో..

## కేంద్రమంత్రికి ఎంపీ బైరెడ్డి శబరి వినతి



మనగళం, కర్నూలు సిటీ : ఓర్వకల్లు విమానాశ్రయానికి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు నామకరణం చేస్తూ అదే విధంగా ప్రతిరోజు విజయవాడకు విమాన సర్వీసులు నడపాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి వినతిపత్రం అందజేశారు. ఓర్వకల్ విమానాశ్రయం నుండి రేణిగుంట, చెన్నై వరకు సోమవారం నుండి శనివారం వరకు విమానాలు రాకపోకలు జరపాలని ఆమె కేంద్ర మంత్రిని కోరారు.

## మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం
# కట్టుబడి ఉంది

- పోక్సో చట్టాలపై అవగాహన తప్పనిసరి
- వన్ స్టాప్ సెంటర్ల ద్వారా అక్రమాలు తగ్గుముఖం
- రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ
- మహిళా శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాం
- బాల్య వివాహాల నిర్మూలనకు కృషి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




మనగళం, నంద్యాల : మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించడం జరిగిందని, వాటి పట్ల మహిళలు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమం, వైద్యారోగ్యం, జిఎస్డీబ్ల్యూఎస్ అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది, కళాశాల అమ్మాయిలతో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ అధ్యక్షతన మహిళల సంక్షేమం, రక్షణ, భద్రత, 2లో..

## మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తో నేత సీ.ఎం.రమేష్ భేటీ




(మన గళం న్యూస్ నెట్ వర్క్) : మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తో భాజపా నేత సీ.ఎం.రమేష్ భేటీ అయ్యారు. సీఎం ఫడ్నవిస్ కు ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంకితభావంతో పని చేస్తోన్న ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో జీవిస్తూ మహారాష్ట్ర ప్రజలకు మరెన్నో సేవలందించాలని ఆయన కోరారు.

## అమిత్ షా తో భాజపా అధ్యక్షుడు మాధవ్ భేటీ



(మన గళం న్యూస్ నెట్ వర్క్) : కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా ను ఆంధ్రప్రదేశ్ భాజపా అధ్యక్షుడు మాధవ్ కలిశారు. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం అమిత్ షా తో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో పార్టీ బలోపేతానికి, పటిష్టతకు ఆయన అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ భావజాలాన్ని ఇంటింటికీ చేరువ చేయడంలో నేత అమిత్ షా పాత్ర ఎనలేనిదని కోనియాడారు.




## మర్యాదపూర్వక భేటీ

(మన గళం న్యూస్ నెట్ వర్క్) : భాజపా జాయింట్ నేషనల్ జనరల్ సెక్రెటరి శివ్ ప్రకాష్ ను రాష్ట్ర భాజపా అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారిరువురు పార్టీ పరమైన అంశాలపై చర్చించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించిన మంత్రి టీజీ భరత్

**- అధికారులతో రివ్యూ నిర్వహించిన టీజీ**



మనగళం, ప్రత్యేక ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మంగళవారం విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ ఎల్) ను సందర్శించారు. ఆయన ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్లు, సీనియర్ అధికారులతో వివరణాత్మక చర్చలు జరిపారు. ప్లాంట్ పరిణామం, ఇటీవలి మైలురాళ్ళు, భవిష్యత్తు రోడ్ మ్యాప్ ను వివరిస్తూ అధికారులు.. మంత్రికి సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యకలాపాలను పునరుద్ధరించడంలో మరియు ప్లాంట్ ను పునరుద్ధరణ దిశగా నడిపించడంలో ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగులు, వాటాదారుల కృషిని మంత్రి టీజీ భరత్ ప్రశంసించారు. ఆర్ఐఎన్ఎల్ సెప్టెంబర్ 2024 నుండి ఉత్పత్తిని గణనీయంగా పెంచిందని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 2 లో..



## వైద్య,ఆరోగ్య శాఖ
# మంత్రితో భేటీ

(మన గళం న్యూస్ నెట్వర్క్) : రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ తో విజ్ఞాన భారతి ప్రతినిధులు భేటీ అయ్యారు. అమరావతిలో ఆయనను కలిసిన సభ్యులు తిరుపతిలో జరుగనున్న భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ కి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తగిన దిశా నిర్దేశం చేయాలని వారు కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఆ సంస్థ సభ్యులు డాక్టర్ శివ్ కుమార్ శర్మ, డాక్టర్ అరవింద్ రణడే, కొంపెల్ల ఎస్.శాస్త్రి, ప్రొఫెసర్ రమేష్ జీ శ్రీకొండ, ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, తదితరులున్నారు.

## మంగళగిరికి ఐటీ కంపెనీలు



**- 50 వేల మందికి ఉద్యోగాలు: మంత్రి నారా లోకేశ్**

మన గళం, మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై మంత్రి నారా లోకేశ్ అధికారులతో సమీక్ష చేపట్టారు. ఐటీ, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. మంగళగిరిలో 50 వేల మంది పని చేసేందుకు అవకాశం ఉందన్నారు. రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐటీ, ఇతర కంపెనీలు మంగళగిరికి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, భవిష్యత్‌లో 50 వేల మంది పని చేసేందుకు అవకాశం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వివిధ 2 లో..

## విశాఖ స్టీల్ ప్లాంట్ ను సందర్శించిన మంత్రి టీజీ భరత్

2025 నాటికి సింగిల్ నుండి మూడు బ్లాస్ట్ ఫర్నేసులు పనిచేస్తున్నాయి. బ్లాస్ట్ ఫర్నేస్-3 స్థిరీకరణతో, ప్లాంట్ 100% సామర్థ్య వినియోగాన్ని సాధించడానికి మరియు ఉక్కు రంగంలో తన నాయకత్వాన్ని తిరిగి పొందే మార్గంలో ఉందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్లాంట్ ను నష్టాలనుండి లాభాల్లోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. క్యాప్టివ్ మైన్స్ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి తేలియాడే సౌర విద్యుత్ సంస్థాపనలు, సాంకేతిక అడ్డంకులను తొలగించడం వంటి ఖర్చు ఆదా వ్యూహాలను అవలంబించాలని ఆయన సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మోడల్ రూమ్ తోపాటు కీలక ఉత్పత్తి యూనిట్లను సందర్శించారు. ఉత్పత్తికి సంబంధించి అధికారులు, ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు.

## ప్రకాశం జిల్లాలో విమానాశ్రయం



మన గళం డెస్క్ : ప్రకాశం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో దిల్లీ నుంచి ప్రత్యేక బృందం కొత్తపట్నంలో పర్యటించారు. ప్రతిపాదిత నమూనాలో కొద్దిపాటి మార్పులను చేపట్టి విమానాశ్రయ ఏర్పాటు సాధ్యమేనని వారు సానుకూలతను వ్యక్తం చేశారు. ఇటీవల ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని (ఏపీఏడీసీఎల్) ప్రకటన వెలువరించింది. డీపీఆర్ రూపకల్పన పూర్తయితే భూసేకరణ దిశగా అడుగులు పడనున్నాయి. 1,086 ఎకరాల సేకరణకు ప్రతిపాదన: విమానాశ్రయం మొదటి దశ నిర్మాణం కోసం 657 ఎకరాల భూసేకరణకు రెవెన్యూ శాఖాధికారులు ప్రతిపాదనలను రూపొందించారు. ఇందులో సుమారు 551 ఎకరాలు వాన్‌పిక్‌కు సంబంధించిన భూమి కాగా, 103 ఎకరాలు పట్టా భూమి, 12 ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించారు. మొదటి విడత భూ భూసేకరణకు గాను సుమారుగా రూ.102 కోట్ల పరిహారం అవసరం కానుందని అధికారులు లెక్కలు తేల్చారు. అందుకు అనుగుణంగా భూ వివరాలను సబ్‌డివిజన్ వారీగా పరిహారాన్ని ఎంతెంత ఇవ్వాలనేది ప్రభుత్వానికి నివేదించారు. జనవరిలో కొత్తపట్నం మండలం అల్లూరుకు వచ్చిన కేంద్ర విమానయాన సంస్థ కమిటీ సభ్యులను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కలిసి విమానాశ్రయం ఆవశ్యకతను వివరించారు. విమానాశ్రయానికి ప్రతిపాదించిన ప్రాంతానికి సంబంధించి మ్యాపును పరిశీలించిన కమిటీ సభ్యులు కొన్ని మార్పులను సూచించారు. ఈ మేరకు విమానాశ్రయం ఏర్పాటు సానుకూలమేనన్న అభిప్రాయాన్ని కమిటీ సభ్యులు వ్యక్తం చేశారు. విమానాశ్రయాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు భూ సేకరణపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి మొత్తం 1,086 ఎకరాలు అవసరమని తేల్చారు. కొత్తపట్నం మండలంలోని గ్రామాల వారీగా ఏ సర్వే నంబర్లలో ఎంత భూమి ఉందనేది గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వ భూమి ఎంత? పట్టా భూమి ఎన్ని ఎకరాలు, మొదలైన తదితర వివరాలను నమోదు చేశారు. డీపీఆర్ వస్తే వేగంగా పనులు: ఏపీఏడీసీఎల్ ప్రకటన శుభపరిణామని జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. డీపీఆర్ పూర్తయితే తదుపరి భూసేకరణ దిశగా అడుగులు పడతాయని గోపాలకృష్ణ తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు భూ సేకరణకు ప్రకటన ఇస్తామని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేకాధికారిని నియమిస్తాం. గ్రామాల వారీగా వివరాలను ఇప్పటికే సేకరించాం. పరిహారం ఎంతనేది అంచనా వేస్తామని వివరించారు. జిల్లాలో ప్రధానంగా గ్రానైట్, పొగాకు వంటి అంతర్జాతీయ వ్యాపారాలు, ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగ, ఉపాధిని పొందేవారి సంఖ్య గణనీయంగా ఉంది. సమీపంలో రామయ్యపట్నం పోర్టు నిర్మాణం జరగడం, దీనికి తోడు సముద్ర తీరం కూడా అతి సమీపంలో ఉండటం వంటి మొదలైన కారణాల వల్ల ఒంగోలు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అన్ని విధాలా అనుకూలమని ప్రజాప్రతినిధులు పట్టుమీద ఉన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఎయిర్ పోర్టును ఏర్పాటు చేయాల్సిందిగా పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పెద్దలను కలిసి విన్నపాలను అందించారు.

## టీటీడీలో సైబర్ క్రైమ్ లాబ్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

మన గళం, తిరుమల : టీటీడీ పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం అన్నమయ్య భవనంలో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈవో శ్యామలరావు మీడియాకు వివరించారు. తిరుమలలో మూడో క్యూకాంప్లెక్స్ నిర్మాణ అవసరంపై చర్చించి, నిర్మాణ సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం కమిటీ, టీటీడీ ఆలయాల నిర్మాణాలపై విధివిధానాలపై అధ్యయనానికి సబ్ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి, శ్రీవారి సేవలో ప్రొఫెషనల్స్ వినియోగానికి ఆమోదం, సైబర్ నేరాల నియంత్రణకు సైబర్ క్రైమ్ లాబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. పారిశుద్ధ్యం నిర్వహణ మరింత మెరుగుకు చర్యలు, తిరుమలలో పరిపాలనా భవనం నిర్మాణానికి నిర్ణయం.. ఒంటిమిట్ట కోదండరాముడి ఆలయంలో నిత్యాన్నదానం కోసం రూ. 3.45 కోట్లు కేటాయించాలని, కడపలో పురాతన శివాలయం జీర్ణోద్ధరణకు తీర్మానం చేశామని చెప్పారు.

# మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది



హక్కులు, మహిళా సాధికారత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం, మహిళా కమిషన్ ప్రాధాన్యతలు, తీసుకుంటున్న చర్యలు తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ....మహిళా కమీషన్ బాధ్యతలో భాగంగా మహిళా భద్రతా పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కేవలం ఏదైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని పూర్తి స్థాయిలో నివారించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. రాయలసీమ జిల్లాలో విద్యార్థినిలకు మహిళా భద్రతా, సాధికారత పై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర మహిళా కమీషన్ కు కళాశాల యువతలు, మైనర్ బాలికలు బాధింపపడటం, మానసిక, శారీరక హింస, ఇతర ప్రలోభాలకు లోనవ్వడం పట్ల వస్తున్న ఫిర్యాదుల పట్ల క్షేత్ర స్థాయిలో పర్యటించి అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి ఇతర జిల్లాలతో పోలిస్తే నంద్యాల జిల్లాకు సంబంధించి కేవలం రెండు దరఖాస్తులు మాత్రమే రావడం జరిగిందన్నారు. అందులో వెలుగొండలో మైనర్ బాలికపై జరిగిన సంఘటన కమీషన్ సుమోటోగా తీసుకొని విచారించడం జరుగుతోందన్నారు. అదే విధంగా మైనర్ బాలికలపై ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తలపెడితే అందుకు పోక్సో శిక్షలు త్వరితగతిన అమలు చేయడం ద్వారా ఇంకొకరు ఈ తరహా పనులు చేసే ఆస్కారం ఉండదన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితే దానికి ప్రభుత్వానికి అంటగట్టడం సరికాదని, దాని పట్ల జిల్లా కలెక్టర్ దగ్గర నుండి జిల్లా యంత్రాంగం మొత్తం సదరు అంశంపై స్పందించి నేరస్తులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అదే విధంగా పోలీసు శాఖ ఇచ్చిన గణాంకాల ప్రకారం గతేడాదితో పోలిస్తే పది శాతం క్రైమ్ రేట్ తగ్గిందన్నారు. ముఖ్యంగా క్రైమ్ రేట్ పెరగడానికి సోషల్ మీడియా, గంజాయి, దురలవాట్లు కారణం కాబట్టి వాటిని నియంత్రించేలా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో మహిళల సంరక్షణ కోసం దాదాపు 156 శక్తి టీమ్స్ తో పని చేయడంతో పాటు వివిధ హాట్ స్పాట్స్ గుర్తించి అందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా కోసం వన్ స్టాప్ సెంటర్స్, శక్తి టీమ్స్ తో సంరక్షణ చేయడం జరుగుతోందన్నారు. అదే విధంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళల జరిగే దురాగతాలు చాలా వరకు తగ్గు ముఖం పట్టడం జరిగిందన్నారు.

సమావేశం ప్రారంభంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలు ఏమిటి, మహిళల రక్షణ, భద్రత, సాధికారతలపై ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, మహిళలు, పిల్లల భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించడంలో భాగంగా కమిషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ జిల్లాలో పర్యటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో మహిళలు, పిల్లల భద్రతకు రక్షణ కల్పించడం విషయంలో కూడా జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహిస్తోందని చెప్పారు. అక్కడక్కడ కొంత గ్యాప్ ఉన్నా, వాటిని గుర్తించి సరి చేసుకుని ముందుకు వెళ్లడానికి అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని ముందుకు వెళు_న్నామని తెలిపారు. నంద్యాల కొత్త జిల్లాగా ఏర్పాటయ్యాక ఇక్కడ శిశు గృహ, డిసిపియు యూనిట్, ఒన్ స్టాప్ సెంటర్ లేవని, గత ఒక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అవన్నీ ఏర్పాటు చేసుకొని, మహిళా సంక్షేమ శాఖను బలోపేతం చేసుకుని ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఇంకా స్వరాగ్ భవన్, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ రెండు ఇన్స్టిట్యూషన్స్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. జిల్లాలో ఆరు ఐసిడిఎస్ ప్రాజెక్టులలో 1663 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, వాటన్నిటిని ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో బాల్యవివాహాలు కూడా ఎక్కువగా ఉన్నాయని, పూర్తిస్థాయిలో అరికట్టడానికి రెవిన్యూ పోలీస్ ఐసిడిఎస్ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. అంతేకాక ఎవరైనా బాల్యవివాహాలు చేస్తే తల్లిదండ్రులు, అత్తమామలపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి పోలీస్ శాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలికలు 10 తర్వాత ఇంటర్, ఆ తర్వాత డిగ్రీ జాయిన్ అయ్యారా లేదా అని పర్యవేక్షణ చేస్తున్నామని గుర్తు చేశారు. శిశు మరణాలను ప్రతి త్రైమాసికంలో సమీక్షించి జీరో శాతం తేవడానికి కూడా కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళలపై లైంగిక వేధింపులు లేకుండా ప్రతి కార్యాలయంలో స్టికర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త జిల్లా అయినందున ఇంకా చాలా చోట్ల కార్యాలయాలలో బాత్రూములు, మరుగుదొడ్ల సమస్య ఉందని, దీనిని అధిగమించడానికి కూడా కృషి చేస్తున్నాం. మహిళలు, పిల్లల విషయంలో సంరక్షణ సంక్షేమం అంశాలపై రాష్ట్రస్థాయిలో ఒక అవగాహన సదస్సు నిర్వహించాలని చైర్ పర్సన్ ను కలెక్టర్ కోరారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ జావలి మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. మహిళలు, కాలేజీల్లో చదువుతున్న అమ్మాయిలు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. వన్ స్టాప్ సెంటర్, సఖి ద్వారా మహిళల సంరక్షణకు పాటుపడుతున్నామని వివరించారు. మహిళలకు ఏదైనా సమస్యలు వస్తే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. అంతకుముందుగా ఐసిడిఎస్ శాఖ జిల్లాలో చేపడుతున్న చర్యలపై ఏర్పాటు చేసిన ఛాయి చిత్ర ప్రదర్శనను కలెక్టర్ తో కలిసి మహిళా కమిషన్ చైర్ పర్సన్ తిలకించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యురాలు బేగం, ఐసిడిఎస్ పిడి లీలావతి, సిడిపివోలు, అనుబంధ శాఖల అధికారులు, కళాశాల యువతులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరికి ఐటీ కంపెనీలు

పనుల పురోగతిని అధికారులు పవర్ పాయింట్ ప్రజెంజేషన్ ద్వారా వివరించారు. మంగళగిరికి ఐటీ, నాన్ ఐటీ కంపెనీలు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, ఇందుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలన్నారు.

- **'మరో 2 వేల మందికి ఇళ్ల పట్టాలు**
- **పేదలకు టిడ్కోఇళ్లు ఇచ్చేందుకు ప్రణాళికలు'**


మంగళగిరిలో వివిధ ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి రెండో విడతలో 2వేల ఇళ్ల పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టాలని గతంలోనే మంత్రి ఆదేశించిన సంగతి తెలిసిందే. ప్రజలు నివసించేందుకు అనుకూలంగా వివిధ ప్రాంతాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల టిడ్కో ఇళ్లను నిర్మించాల్సిన అవసరం ఉందని, ఇందుకు అవసరమైన స్థల సేకరణపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. మరోవైపు నియోజకవర్గంలోని అభివృద్ధిలో భాగంగా ఇళ్లు లేని పేదలకు నూతనంగా టిడ్కో గృహ సముదాయాల నిర్మాణానికి స్థలాన్ని సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గతంలోనే అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2 వేల మందికి వచ్చే నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించిన విషయం విదితమే. మంగళగిరి, తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో నిర్మించనున్న 31 సామాజిక భవనాలు, 26 పార్కులు, శ్మశాన వాటిక నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వైఎస్సార్సీపీ నేత అనిల్ కుమార్ యాదవ్‌కు బిగుస్తున్న ఉచ్చు!

మన గళం, అమరావతి : క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా కేసులో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసులో ఆయన అడ్డంగా దొరికిపోయారు. అనిల్ అనుచరుడు బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిని పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. అయితే ఇతన్ని గూడూరు కోర్టులో నెల్లూరు గ్రామీణ పోలీసులు హాజరుపరచగా కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. అంతకుముందు పోలీసుల విచారణలో శ్రీకాంత్‌రెడ్డి పలు కీలక విషయాలు వెల్లడించినట్లు సమాచారం. ఇదే కేసులో మరో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్టై రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇక తాజాగా అరెస్ట్ అయిత బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి ఏ12గా ఉన్నారు పర్యవేక్షించినందుకు టన్నుకు రూ.1000: అనిల్ కుమార్ యాదవ్, కాకాణి గోవర్ధన్‌రెడ్డితో తనకు వ్యాపార లావాదేవీలు ఉన్నాయని పోలీసుల విచారణలో శ్రీకాంత్‌రెడ్డి తెలిపినట్లు సమాచారం. 2023 ఆగస్టు నుంచి అనిల్, కాకాణితో క్వార్ట్జ్ వ్యాపారం చేశానని, లీజు గడువు ముగిసినా కూడా రుస్తుం మైన్ నుంచి క్వార్ట్జ్ తీశామని చెప్పారు. వాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసరెడ్డిలు క్వారీ పనులు చూసుకున్నారని, వాటిని పర్యవేక్షించినందుకు తనకు టన్నుకు రూ.1000 ఇచ్చేవారని వివరించారు. క్వార్ట్జ్‌ను ఏనుగు శశిధర్‌రెడ్డి పొలంలో డంప్ చేసేవాళ్లమని అందుకుగాను ఆయనకు ఎకరాకు రూ.25,000 ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నట్లు శ్రీకాంత్ రెడ్డి చెప్పినట్లు సమాచారం. రుస్తుం మైన్ నుంచి తీసిన క్వార్ట్జ్‌ను చైనాకు పంపేవారమని తెలిపారు. దువ్వూరు శ్రీకాంత్‌రెడ్డితో క్వార్ట్జ్‌ను ఎగుమతి చేయించేవాళ్లమని, వచ్చిన డబ్బుతో స్థిరాస్తి వ్యాపారం చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. తాను, అనిల్ కలిసి గూడూరులో 100 ఎకరాల్లో, నాయుడుపేట వద్ద 50 ఎకరాల్లో వెంచర్లు, హైదరాబాద్‌లో 2 హౌసింగ్ ప్రాజెక్టులు, మణికొండ అల్కాపురిలో హెవెన్లీ హోమ్స్, తుర్కయాంజల్‌లో గ్రీన్ మెడోస్ పేరిట వెంచర్లు వేశామని అన్నారు. 2024లో ప్రభుత్వం మారాక కేసులకు భయపడి హైదరాబాద్‌కు మకాం మార్చానుని శ్రీకాంత్‌రెడ్డి పోలీసులకు తెలిపినట్లు సమాచారం.

## ఉపరాష్ట్రపతి రాజీనామాపై విచారం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్

మన గళం, అమరావతి : భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ధన్‌ఖర్ రాజీనామా దేశానికి తీరని లోటని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. జగదీప్ ధన్‌ఖర్ ఆసుపత్రిలో చేరినప్పుడు, నేను ఆయనకు సందేశాలు పంపాను. నాకు ఎప్పుడూ ఆయనతో చాలా మంచి అనుబంధం ఉంది. ఆయన అత్యంత సమతుల్యత, జ్ఞానం, రాజకీయంగా అనుభవం కలిగిన వ్యక్తి. ఆయన సభను నడిపించే తీరు అద్భుతం. ఇది చాలా పెద్ద లోటు. ఆయన రాజీనామా చేసినప్పటికీ, రాబోయే తరాలకు ఆయన మార్గదర్శనం చేయాలని నేను కోరుకుంటున్నాను. నా లాంటి వారు ఆయన్ని ఆదర్శంగా తీసుకుంటాం. భవిష్యత్తులో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆశిస్తున్నాను అని పవన్ కళ్యాణ్ తెలిపారు. కాగా, జగదీప్ ధన్‌ఖర్ వైద్య కారణాలతో తన పదవికి రాజీనామా చేసినట్లు సోమవారం రాత్రి ప్రకటించారు. 2022 ఆగస్టులో ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖర్, 2027 వరకు పదవిలో ఉండాల్సి ఉంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక


## జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు మేలు

**– వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి**

మనగళం, గడివేముల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. "బాబు షూరిటీ ౦ మోసం గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని గడివేముల పట్టణంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజతో మాట్లాడి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఎలక్షన్ల ముందర ఇచ్చిన షూరిటీ బాండ్లను ప్రజలకు చూపిస్తూ చంద్రబాబు నాయుడు మోసం చేశారని అని తెలిపారు. కూటమి పెద్దలు సూపర్ సిక్స్ పథకాలు అంటూ మాయచేసి గద్దెనెక్కాక హామీలను విస్మరించారన్నారు. కూటమి ప్రభుత్వంలో కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోయాయి అని ప్రజలు వాపోతున్నారని కాటసాని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ను ప్రజలతో స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను తెలుసుకోవాలని కోరారు. నాయకులు,కార్యకర్తలు, గ్రామంలో పర్యటించి కూటమి పెద్దలు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని ఈ సందర్భంగా కాటసాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గడివేముల మండల నాయకులు, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




మనగళం, కర్నూలు సిటీ: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సెట్కూరు సీఈఓ డాక్టర్ కె.వేణుగోపాల్ సూచించారు. జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్కూరు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, దేవనకొండ లో మత్తు పదార్థాల వ్యసనం– పర్యవసానాలు అనే అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రోద్బలంతో కానీ, మానసిక ఒత్తిడుల ప్రభావం తదితర కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, వాటికి దూరంగా ఉండాలన్నారు. దుర్మార్గుల స్వార్థం తో చాటు మాటు దారులు దాటుకుని పాఠశాలలు, కళాశాలలకు మత్తుపదార్థులు విస్తరిస్తున్నాయని, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు మొదట్లో ఆనందం, సంతోషం వంటి భావనలు ప్రేరేపించి ఆ ప్రభావం తగ్గగానే మనసును తీవ్ర ఆందోళనలతో కుదుపేసి మరలా తీసుకునేంత వరకు కుదురుగా నిలబడనీయవన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో వివరించారు. డ్రగ్స్ నోటి ద్వారా తీసుకుంటే జీర్ణాశయం, కాలేయం దెబ్బతింటాయి. పొగ ద్వారా తీసుకునే వాటితో ఊపిరితిత్తులు, గుండె దెబ్బతింటాయి. ఇంజక్షన్ల ద్వారా తీసుకుంటే హైపటైటిస్, హెచ్ ఐ వి వంటి రోగాలు వచ్చే అవకాశం ఉంది. ప్రతిఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మనిషిని మానసికంగా, శారీరకంగా పూర్తిగా లోబర్చుకొని, మనిషి ప్రవర్తనను, నడవడికను మార్చి భవిష్యత్తును పూర్తిఅంధకారం చేస్తాయన్నారు.

## మా జీవితాలను కూటమి ప్రభుత్వం నాశనం చేసింది

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కూటమి ప్రభుత్వం మా జీవితాలను నాశనం చేసిందని, న్యాయం చేయాలని కార్పొరేషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డిని కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన కార్యాలయంలో వారు కలిసి సమస్యను విన్నవించారు. గత 23 సంవత్సరాల నుంచి సంస్త కు ఆదాయం తీసుకొచ్చే విధంగా మేము చాలీచాలని జీతాలతో కృషి చేశామని గుర్తు చేశారు. అయితే నేడు కూటమి సర్కార్ టూరిజం శాఖను ప్రైవేటు వారికి అప్పగిస్తూ తమ జీవితాలలో తీరని సో కం మిగిల్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్పందించిన ఎస్వీ మోహన్ రెడ్డి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వైసీపీ అండగా ఉంటుందన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమస్యను వివరించి న్యాయపరమైన సాయం తీసుకుంటామన్నారు. ఉద్యోగులను ఇబ్బంది పెట్టే విధానానికి కూటమి ప్రభుత్వం స్వస్తి పలకాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.



## టిడ్కో గృహాల అభివృద్ధికి చర్యలు చేపట్టండి

మనగళం, కర్నూలు సిటీ: టిడ్కో గృహాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జగన్నాథ గట్టుపై ఉన్న టిడ్కో గృహాలను పరిశీలించి, ప్రజలతో మాట్లాడారు. విద్యుత్ దీపాలు, రేషన్ దుకాణం, బస్సు సౌకర్యం, పోలీస్ ఔట్ పోస్ట్, ప్రాథమిక పాఠశాల, సచివాలయం, అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, టిడ్కో ఈఈ సూర్యనారాయణ, డిఈఈ రవి గుప్తా, స్పెషలిస్ట్ అధికారులు పెంచలయ్య, మధు, ఏఈ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పైప్‌లైక్ లీకేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**– నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం**

మనగళం, కర్నూలు కార్పొరేషన్: సంతోష్ నగర్ వద్ద జాతీయ రహదారిపై లీకైన 1200 ఎంఎం (డయా మీటర్లు) పైప్‌లైన్ మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అధికారులతో కలిసి లీకేజీ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుండి అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రానికి నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ సోమవారం లీకేజీ ఏర్పడిందని, దీంతో వెంటనే మరమ్మత్తు పనులను ప్రారంభించామని తెలిపారు. తద్వారా బుధ, గురువారాల్లో నగర వ్యాప్తంగా తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని, దీనిని నగర ప్రజలు గమనించి సహకరించాలని కమిషనర్ కోరారు.

– కల్లూరు ప్రాంతానికి హంద్రీ నీళ్ళు

అబ్బాస్ నగర్‌లోని 3 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సమీపంలో ఉన్న కల్లూరు వార్డులకు తాగునీటిని మరింత మెరుగ్గా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హంద్రీ నది నీటిని టిడ్కో వద్దనున్న ప్రెషర్ ఫిల్టర్ ద్వారా అబ్బస్ నగర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు నీటిని పంపింగ్ చేయడానికి చర్యలు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. ఫలితంగా పరిసర వార్డుల్లో ఉన్న దాదాపు ముప్పై వేల మంది ప్రజలకు సరిపడా నీటిని అందించేందుకు దోహదపడుతుందన్నారు. టిడ్కో గృహాల సమీపంలో హంద్రీ నది నీళ్ళు, ప్రెషర్ ఫిల్టర్లను మంగళవారం కమిషనర్ పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, డిఈఈలు మనోహర్ రెడ్డి, నరేష్, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా

మనగళం, కర్నూలు క్రైం: విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని, ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని పోలీసులకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. ఎస్పీ ఆదేశాలతో కర్నూల్ పోలీసులు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రత, రక్షణలో భాగంగా అన్ని ముఖ్య కూడళ్లు, జనం రద్దీగా ఉండే ప్రదేశాలు, రహదారులపై సంచరిస్తూ పోలీసు పెట్రోలింగ్ చేస్తూ గస్తీ నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడిపై నిఘా, రోడ్డు సేఫ్టీ నియమాలపై ప్రజల్లో అవగాహన, తదితర చర్యలు చేపట్టారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



## నేడు డయల్ యువర్ విద్యుత్ ఎస్ఈ

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి 23.07.2025 (బుధవారం) ఉదయం 10:00 నుంచి 11:00 గంటల వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. స్థానిక విద్యుత్ భవన్లో డయల్ యువర్ విద్యుత్ ఎస్ఈ కార్యక్రమం ఉంటుందని, 7382614308 నంబరుకు ఫోన్ చేసి ప్రజలు విద్యుత్ సమస్యలను తెలియజేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా లో అంతరాయాలు, లో ఓల్టేజీ, విద్యుత్ సిబ్బంది అందుబాటు విషయాలు తదితర సమస్యలను తెలిపితే పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు.

## అచ్చుతానందన్ మృతి తీరనిలోటు



మనగళం, కర్నూలు సిటీ: కేరళ రాష్ట్ర మాజీ సీఎం, సీపీఎం అఖిలభారత మాజీ నాయకుడు వి ఎస్ అచ్యుతానంద మృతి కార్మిక లోకానికి తీరని లోటు అని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని పాతబస్తీ నందుగల హరికిషన్ సింగ్ సుర్జిత్ భవన్ నందు వీఎస్ అచుతానందన్ సంతాప సభను ఖాజా పాషా అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు, యస్ ఎం డి షరీఫ్ ,అబ్దుల్ దేశాయ్ మాట్లాడారు. కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అని వ్యవసాయ కార్మికులను కూడా గ ట్టడంలో సుందరయ్య తర్వాత ఆయన పాత్ర చాలా కీలకమైనదని వారు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్ బాషా, మద్దిలేటి, శ్రీనివాసులు నాగరాజు, బాలు, మహేష్ సూర్యనారాయణ, గిరి కుమార్, గోపాల్ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాల మహా ప్రస్థాన సేవలపై సమీక్ష

మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహా ప్రస్థాన సేవలు, పేషంట్ల స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల సేవల (లెనిన్ క్లాత్) పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మహా ప్రస్థాన సేవలపై సంబంధించి సిబ్బందితో సూపరింటెండెంట్ ఆరా తీశారు. డెత్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రిలో చనిపోయిన వారిని ఏ విధంగా తరలిస్తున్నారు తదితర అంశాలపై సమీక్షించిన సూపరింటెండెంట్ సిబ్బంది తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మహా ప్రస్థాన డ్రైవర్లు డ్యూటీలో ఉంటూ స్పందించకపోతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలలో రోగులకు స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల సేవలపై ఆరా తీశారు. దుప్పట్లు ప్రతిరోజు ప్రతి కలర్ లను ఐడెంటిఫికేషన్ చేసి ప్రతి దినము ఒక కలర్ లాగా ఏడు రోజులు ఏడు కలర్ల దుప్పట్లను రోగులు వినియోగించాలని ఆసుపత్రి సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, ఇంచార్జ్ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.వెంకటరమణ, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎం ఓ, డా.పద్మజ, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మహాప్రస్థానం మేనేజర్, హఫీజ్, లియో టెక్ ప్రాసెస్ సూపర్వైజర్, శ్రీ.ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## 25న జిల్లా స్థాయి ఫ్లోర్ బాల్ ఎంపిక పోటీలు

మనగళం, కర్నూలు సిటీ: ఈనెల 25 వ తేదీన కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు జిల్లా స్థాయి ఫ్లోర్ బల్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి ఈశ్వర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపిక పోటీలు అండర్ 14, అండర్ 19 బాల బాలికల విభాగంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆగస్టు 3 నుంచి పల్నాడు జిల్లా నరసరావుపేట లో జరగబోయే 19వ రాష్ట్ర స్థాయి ఫ్లోర్ బాల్ పోటీలకు జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 7013886343 కు సంప్రదించగలరు.

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ ను కలిసిన మహిళా పీయస్ డీఎస్పీ

మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజను మహిళా పీయస్ డిఎస్పీ కె. శ్రీనివాసాచారి , మహిళా పీయస్ సీఐలు అబ్దుల్ గౌస్, విజయలక్ష్మీ, ఎస్సైలు మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహానికి వచ్చిన చైర్ పర్సన్ కు వారు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాలో మహిళల హక్కులను కాపాడాలని, మహిళల పై జరుగుతున్న నేరాలను అరికట్టే లక్ష్యంతో బాగా పని చేయాలనిరాయపాటి శైలజ సూచించారు.

## ఏపీలో జిల్లాలు, మండలాల పేర్లు మార్పులపై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు

మనగళం, కర్నూలు సిటీ : ఏపీలో జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దుల పేర్లు మార్పులు చేర్పుల కోసం అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. దీనిలో సభ్యులుగా ఏడుగురు మంత్రులను నియమించింది. వీరిలో అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. కన్వీనర్ గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘానికి ప్రభుత్వం సూచించింది.

# వైసీపీలో చేరిన పది కుటుంబాలు

మనగళం, కర్నూలు సిటీ: వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో మంగళవారం తమ్మరాజుపల్లె గ్రామానికి చెందిన టీడీపీ మద్దతుదారులు వైసీపీలో చేరారు. వైసీపీలో చేరిన గోవర్ధన్, ఎం మహేంద్ర, పి హరీష్, సి వేణు, ఎన్ శ్రీధర్, ఎన్ కేశవ, ఎం మద్దిలేటి, పి రాజేష్, ఎం మహేంద్ర, పి శిక్ష హుస్సేన్ కు కాటసాని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



## సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం

మనగళం, కర్నూలు సిటీ: షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ తరపున సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉంటామని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, షేర్ షా సూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సూరి మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. కర్నూలు నగరంలోని ప్రభుత్వ బాలికల ఉర్దూ పాఠశాలలో ట్రస్ట్ తరపున ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ ను ఆయన నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిగా వెయ్యి రూపాయలు, రెండవ బహుమతిగా ఐదు వందల రూపాయలు, మూడో బహుమతిగా మూడు వందల రూపాయలు అందించారు. నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లను కూడా ప్రధానం చేశారు.




## మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

**– రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ**


మనగళం, కర్నూలు ట్కిటీ: రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను మహిళా కమిషన్ చైర్ పర్సన్ సందర్శించి, అక్కడ ఉన్న బాధిత మహిళలతో మాట్లాడారు.. వారి కష్టాలను తెలుసుకుని ఓదార్చారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం మహిళా కమిషన్ చైర్ పర్సన్ మీడియా తో మాట్లాడారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం మహిళల భద్రత కు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఒక ఘటన జరిగిన తర్వాత రావడం కాదు, ఘటనలు జరగకుండా నిరోధించడం ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందులో భాగంగానే ఆడపిల్లలకు అవగాహనా సదస్సులు నిర్వహించి, చైతన్యం తీసుకురావడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా రాయలసీమ జిల్లాల్లో పర్యటించి అవగాహనా సదస్సుల్లో పాల్గొంటున్నామన్నారు. మహిళలను ఆదుకోవడం లో భాగంగానే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సఖి వన్ స్టాప్ సెంటర్లను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కేంద్రాల్లో మహిళా అధికారులు మాత్రమే ఉంటారని తెలిపారు. మహిళలకు ఏ ఇబ్బందులు వచ్చినా ఈ సెంటర్ ద్వారా చట్ట పరంగా సాయం చేయడంతో పాటు కొన్నిరోజులు షెల్టర్ కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. మహిళా పోలీస్ స్టేషన్ తో సమన్వయం చేసుకుని, మహిళలకు రక్షణ కల్పించడం జరుగుతోందన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో, ఫ్రెండ్ షిప్ పేరుతో మాయ మాటలతో టీనేజ్ అమ్మాయిలు మోసపోయి, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఎలా నడుచుకోవాలి, ఏ విధంగా తమకు తాము రక్షించుకోవాలి తదితర అంశాలను అవగాహన సదస్సుల్లో వివరిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. అలాగే బాల్య వివాహాలను నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో చైతన్యం కల్పించాలని అధికారులను ఆదేశించామని మహిళా కమిషన్ చైర్ పర్సన్ వివరించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, సఖి వన్ స్టాప్ సెంటర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యాస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి కృషి చేయాలి

**– నీతి అయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం**




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : యాస్పిరేషనల్ బ్లాక్ ల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేయాలని, సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి సాధించిన జిల్లాలకు అవార్డులు ఇవ్వనున్నట్లు నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మరియు అదనపు కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ జూలై 28, 2025 నుంచి ఆగస్టు 02, 2025 వరకు జరగనున్న సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ గురించి వివరించారు. నిర్దేశించిన ఆరు సూచికలు సాధించిన జిల్లాలకు అవార్డులు, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. వీరికి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో అవార్డులు ఇస్తున్నామని, జూలై 28 నుండి ఆగష్టు 2 లో గా అవార్డులు గవర్నర్, మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఈ కార్యక్రమాలను నిర్వహించాలని సీఈవో సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులతో మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సీపీఓకు సూచించారు. సమావేశం లో సీపీవో హిమప్రభాకర్ రాజు, ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ నాగేశ్వర రావు, డీపీవో భాస్కర్, డీఈ ఓ శామ్యూల్ పాల్, హౌసింగ్ పీడీ చిరంజీవి, డీఎంహెచ్ఓ శాంతికళ, పశు సంవర్ధక శాఖ జేడీ శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి, గ్రౌండ్ వాటర్ డీడీ శ్రీనివాసులు, ఆర్ఐఓ లాలెప్ప, డీవీఈవో సురేష్ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, హొాలగుంద,మద్దికేర, చిప్పగిరి మండల డెవలప్మెంట్ అధికారులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.




## మహిళలు, ఆడపిల్లల భద్రత ప్రభుత్వ లక్ష్యం

**– ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ**

మనగళం, కర్నూలు కలెక్టరేట్: మహిళల భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ తెలిపారు. మంగళవారం దూపాడు లో ఉన్న అశోక ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళల సంక్షేమం, భద్రత, హక్కులపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చట్టాలు రూపొందించడం జరిగిందని, వాటి పట్ల మహిళలకు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువతులు ఎక్కువగా మోసపూరిత మాటలు, సోషల్ మీడియాకు ప్రభావితులై సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. యువతులు మోసపూరిత మాటలకి, సోషల్ మీడియాకు ప్రభావితులు కాకుండా బాగా చదువుకొని జీవితంలో స్థిర పడాలన్నారు. ఎవరైనా వెంటబడి సతాయిస్తున్నట్లయితే భయపడకుండా హెల్ప్ లైన్ నంబర్ లకు ధైర్యంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మీకు ఏమైనా సమస్య వస్తే ఏ హెల్ప్ లైన్ నంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలి, వన్ స్టాప్ సెంటర్ ఏ విధంగా ఉపయోగపడుతుంది, సైబర్ క్రైమ్, పోష్ యాక్ట్, అనే అంశాల పై మీకు అవగాహన కల్పించేందుకు ఈరోజు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ , ఐసిడిఎస్ పిడి నిర్మల, లోకల్ కంప్లైంట్ కమిటీ ఛైర్పర్సన్ మాధవి శ్యామల, కార్పొరేటర్ పద్మలత, ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్ మాలతి, మహిళ పోలీస్ స్టేషన్ సీఐ విజయ లక్ష్మి, రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.సునీత, శాంతి ఎడ్యుకేషనల్ సొసైటీ నాగరాజు లు మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిసిపిఓ శారద, ఐసిడిఎస్ సిబ్బంది, అశోక, ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా బోగేశ్వరా స్వామిని దర్శించుకున్న మంత్రి ఆనం

మనగళం, గడివేముల: నంద్యాల జిల్లా, గడివేముల మండలం గాడిగరేవుల గ్రామం లో వెలసిన దుర్గా బోగేశ్వరా స్వామిని మంగళవారం దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. సందర్శించారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి సంపూర్ణ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయానికి క్షేత్రపాలకుడైన కాలభైరవ స్వామి ఆలయంలో మంత్రి ఆనం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి ఆనం వెంట పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కర్నూలు మండలం జి సింగవరం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

మన గళం కర్నూలు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం లోని కర్నూలు మండలం జి సింగవరం గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు, కూటమి ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు, రేషన్, విద్యా, వైద్య, గృహ నిర్మాణం వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరాలు తెలియజేశారు, ప్రజల మౌలిక అవసరాలు, ఇబ్బందులు, అభివృద్ధి లోటుపాట్లను నేరుగా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమాన్ని అందించాలన్నదే మా సంకల్పం. ఈ లక్ష్యంతోనే గడపగడపకు వెళ్లి ప్రజల పక్షాన ఉండటమే నా బాధ్యతగా భావిస్తున్నాను. ప్రజల నమ్మకానికి న్యాయం చేయాలంటే పాలన కింద నుండి మొదలవ్వాలి ఇదే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యం. అని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, గ్రామ టిడిపి నాయకులు, బూత్ ఇంచార్జు మరియు సచివాలయం సిబ్బంది, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## గూడూరులో రెండో రోజుకు చేరుకున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో మున్సిపల్ కార్మికుల గత సమ్మేలాలకు ఒప్పందాల జీవోలను వెంటనే విడుదల చేయాలని, గ్రాడ్యుటి పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రైవేటు ఏజెన్సీలకు అప్పజెప్పరాదని కోరుతూ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గూడూరులో పారిశుద్ధ్య కార్మికుల సమ్మె రెండవ రోజు కొనసాగించడం చేయడం జరిగింది,,, గూడూరులో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ఏర్పాటు చేసుకున్న సమ్మె శిబిరంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్ , మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సంఘం నాయకులు శాంతన్న లు మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ గారు మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో జరిపిన చర్చలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం ఆగస్టు 4 వరకు మంత్రిగారికి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తామని అప్పటికి పరిష్కరించకపోతే ఆగస్టు 5 నుండి నిరవధిక సమ్మె చేస్తామని చెప్పి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గూడూరులో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, కరోనాకాలంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు తమ ప్రాణాలకు తెగించి పనిచేశారని. వారి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని. గత సమ్మె కాలపు ఒప్పందాలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్. 60 సంవత్సరాల నుండి 62 సంవత్సరాలకు వయసు పెంపు. చనిపోయిన పారిశు ద్ధ కార్మికుని కి మట్టి ఖర్చులు ఇవ్వాలని, ఈ జీవోలను వెంటనే విడుదల చేయాలని, అనేక సంవత్సరాలుగా పట్టణాల్లో నెలకొన్న మురుగును శు భ్రం చేసుకుంటూ వస్తు ఇప్పటి 60 సంవత్సరాలు నిండిన వారికి ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకపోవడంతో ఒట్టి చేతులతో ఇంటికి వెళ్లే పరిస్థితి వచ్చిందని, ఒప్పందాల జీవులను విడుదల చేస్తే కార్మికులకు న్యాయం జరుగుతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల ఒప్పందాల జీవులను విడుదల చేయాలని, ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పి నిర్ణయాన్ని విరమించుకోవాలని, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో మున్సిపల్ కార్మికులందరూ ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో మునిసిపల్ పారిశుద్ధ కార్మికులు గుంతన్న, గ్రెసమ్మ, మనోహర్ అమ్మ,గోపాల్, వెంకటేశ్వరమ్మ, లక్ష్మీదేవి, అచ్చమ్మ, సూర్య శేఖర్, వెంకటేశ్వర్లు, దాసు, సువర్ణమ్మ, రాజు, శేఖర్, మల్లేశ్వరి, తదితర కార్మికులు పాల్గొన్నారు

# సంపాదకీయం

భారత జాతీయోద్యమ పిత
బాలగంగాధర తిలక్

బాలగంగాధర తిలక్ (జూలై 23, 1856 – ఆగష్టు 1, 1920) స్వరాజ్య పోరాటంలో పాల్గొన్న తొలితరం త్యాగమూర్తులతో బాలగంగాధర తిలక్ అగ్రగణ్యులు. ఆయనను భారత జాతీయోద్యమ పితగా పేర్కొంటారు. తిలక్ జాతీయోద్యమాన్ని కొత్తపుంతలు తొక్కించాడు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలను ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయడంలో ఆయన పాత్ర మరిచి పోలేనిది. భరత జాతిని స్వాతంత్ర్య సమరోత్సాహంతో జాగృత మొనర్చిన మహానేత లోకమాన్య తిలక్. అందుకే ఆయనను భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేగిన అశాంతికి మూల కారకుడుగా భావిస్తారు. బాలగంగాధర తిలక్ 1856 జూలై 23వ తేదీన మహారాష్ట్ర రాష్ట్రంలోని రత్నగిరిలో మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తండ్రి గంగాధర్ రామచంద్ర తిలక్ సంస్కృత పండితుడు, ఉపాధ్యాయుడు. బాల్యంలో తిలక్ చాలా చురుకైన విద్యార్థి. ప్రత్యేకించి గణిత శాస్త్రంలో విశేష ప్రతిభ కనబరచేవారు. చిన్నప్పటి నుంచి అన్యాయం ఎక్కడ జరిగినా సహించని గుణమాయనది. నిజాయితీతో బాటు ముక్కుసూటి తనం ఆయన సహజ గుణం. కళాశాలకు వెళ్ళి ఆధునిక విద్య నభ్యసించిన తొలితరం భారతీయ యువకుల్లో ఆయనొకరు. ఆంగ్ల విద్యను అందుకున్న తొలి తరం భారతీయులలో అగ్రగణ్యులు. ఆంగ్ల విద్య ప్రభావంతో భారతీయులు అనుభవిస్తున్న బానిసత్వం గురించి తెలుసుకున్న వర్గంలో కూడా తిలక్ అగ్రగణ్యులే. తిలక్ కు పదేళ్ళ వయసున్నప్పుడు అతను తండ్రికి రత్నగిరి నుంచి పుణెకు బదిలీ అయింది. ఇది తిలక్ జీవితంలో పెనుమార్పు తీసుకు వచ్చింది. ఆయన అక్కడ ఆంగ్లో–వెర్నాక్యులర్ పాఠశాలలో చేరి కొందరు ప్రసిద్ధి చెందిన ఉపాధ్యాయుల వద్ద విద్యనభ్య సించారు. ఐతే పూణెకు వచ్చిన కొంతకాలానికే అతను తన తల్లిని, పదహారేళ్ళ వయసులో తన తండ్రిని కోల్పోయారు. మెట్రిక్యు లేషన్ చదువు తున్నప్పుడే సత్యభామ అనే పదేళ్ళ అమ్మాయితో పెళ్ళయింది. మెట్రిక్ పాసయ్యాక అతను దక్కన్ కళాశాలలో చేరారు. 1877లో అతను గణిత శాస్త్రంలో ప్రథమ శ్రేణిలో పట్టభద్రు డయ్యారు. ఆ తర్వాత తన చదువును కొనసాగించి ఎల్ ఎల్ బి పట్టా కూడా పొందారు. తిలక్ 1890లో కాంగ్రెస్ లో చేరారు. కానీ త్వరలోనే కాంగ్రెస్ మితవాద రాజకీయాలపై నమ్మకం పోయింది. స్వరాజ్యం కోసం పోరాటమే సరైన మార్గమని అతను నమ్మారు. అప్పటి వరకు కాంగ్రెస్ ప్రతి సంవత్సరం డిసెంబరు చివరి వారంలో మూడు రోజులపాటు సమావేశమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ విధానాల గురించి మెతక వైఖరి తో చర్చించడానికే పరిమితం అయ్యేది. మితవాదుల ధోరణి సమ్మతంగా ఉండేది కాదు. విన్నపాలు, వినతులు వలస ప్రభుత్వాన్ని లొంగదీయ లేవని తిలక్ సిద్ధాంతం. దాదాభాయ్ నౌరోజీ అంటే ఎంతో గౌరవం. భారత పేదరికం బ్రిటిష్ పుణ్యమేనన్న నౌరోజీ సిద్ధాంతాన్ని సమర్ధించడమే కాకుండా, తన పత్రికలో ఎంతో ప్రాచుర్యం కల్పించారు. అలాగే గోఖలే చాలా అంశాలలో తిలక్ కు విభేదాలు ఉండేవి. కాంగ్రెస్ నేతల విధానాలపై తిలక్ ఘాటైన విమర్శలు చేశారు: "మీరు సంవత్సరాని కొకసారి మూడు రోజులపాటు సమావేశమై కప్పల మాదిరి బెకబెకలాడడం వల్ల ప్రయోజనం లేదు." అని, "అసలు కాంగ్రెస్ సంస్థ అడుక్కునేవాళ్ళ సంఘం (బెగ్గర్స్ ఇన్‌స్టిట్యూషన్)" అన్నారు. కాంగ్రెస్ సమావేశాలను 3–డే తమాషాగా అభివర్ణించారు. "స్వరాజ్యం నా జన్మహక్కు. దాన్ని నేను పొంది తీరుతాను." అని తీర్మానించారు. 1889లో బొంబాయి కాంగ్రెస్ మహాసభకు ప్రతినిధిగా హాజరైన తిలక్ అక్కడనే లాలాలజపత్ రాయ్, బిపిన్‌చంద్ర పాల్‌ను కలుసు కున్నారు. ఆ ముగ్గురు మహా నేతలు భారతదేశ చరిత్రలో లాల్–బాల్–పాల్‌గా ప్రసిద్ధులైనారు. వారితోనే కాంగ్రెస్‌లో అతివాదుల శకం ప్రారంభమైంది. 1907లో మహారాష్ట్ర లోని సూరత్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ చీలిపోగా, మితవాదులు కాంగ్రెస్ పై తమ పట్టును నిలబెట్టు కున్నారు. అతివాదులుగా పిలవబడే తిలక్, ఆయన మద్దతు దారులు కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చేశారు. తిరిగి 1916లో లక్నోలో జరిగిన సమావేశంలో అంతా ఒకటైనారు. అదే సమావేశంలో కాంగ్రెస్ కు, ముస్లిం లీగుకు మధ్య లక్నో ఒప్పందం కుదిరింది. తిలక్ పాశ్చాత్య విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అది భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని అగౌరవ పరచి భారతీయ విద్యార్థులను చిన్న బుచ్చే విధంగా ఉందని, ప్రజలకు మంచి విద్యను అందించడం ద్వారానే వాళ్ళను మంచి పౌరులుగా మార్చవచ్చనే ఉద్దేశం ఆయనది. ప్రతి భారతీయునికి భారతీయ సంస్కృతి గురించి, భారత దేశపు ఔన్నత్యాన్ని గురించి బోధించాలని ఆయన ఆశయం. అదే ఆశయంతో అగార్కర్, విష్ణుశాస్త్రి చిప్లుంకర్ లతో కలిసి "దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ"ని స్థాపించారు. తర్వాత తాను నడిపిన పత్రికలు "మరాఠా (ఆంగ్ల పత్రిక)", "కేసరి (మరాఠీ పత్రిక)" లలో మొద్దు నిద్రపోతున్న భారతీయులను మేల్కొల్పడానికి పదునైన భాషలో బ్రిటిష్ పాలనలోని వాస్తవ పరిస్థితుల గురించి వివరంగా రాశారు. బాల్య వివాహాలను నిరసించి వితంతు వివాహాలను స్వాగతించారు. జాతీయ స్ఫూర్తిని రగల్చడానికి వీలున్న ఏ అవకాశాన్నీ ఆయన వదిలి పెట్టలేదు. మొట్టమొదటి సారిగా శివాజీ ఉత్సవాలను, గణపతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం మొదలు పెట్టారు. తన పత్రికల్లో ప్రజలను రెచ్చగొట్టే రాతలు రాసినందుకు 1897లో ఆయనకు ఒకటిన్నరేళ్ళు కారాగారశిక్ష పడింది. విడుదల య్యాక అతను స్వదేశీ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1906లో దేశద్రోహం నేరం క్రింద ఆయనకు ఆరేళ్ళు ప్రవాసశిక్ష విధించారు. కారాగారంలో ఉన్నప్పుడే అతను "గీతారహస్యం" అనే పుస్తకం రాశారు. తిలక్ చరిత్రకారుడు కూడా. ఆర్యులు ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వచ్చారని ఆయన అభిప్రాయం. భగవద్గీతపై ఆయన రచించిన భాష్యం–856 పేజీల గీతా రహస్యం అనే ఉద్గ్రంథం మొదటి కూర్పు ఆరు వేల ప్రతులు ఒక పక్షంలోనే అమ్ముడు పోయాయంటే అది ఎంత ప్రజాభిమానమైన గ్రంథమో స్పష్టం అవుతున్నది. అన్ని భారతీయ భాషల్లో దాని అనువాదాలు వెలువడ్డాయి. 1916 ఏప్రిల్ లో హోంరూల్ లీగ్‌ని స్థాపించి దాని లక్ష్యాలను వివరిస్తూ మధ్య భారత దేశంలో గ్రామ గ్రామాన తిరిగారు. అనీబిసెంటు అదే సంవత్సరం సెప్టెంబర్‌లో మొదలుపెట్టి హోంరూల్ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసింది. ఆ ఉద్యమం ఉధృతంగా కొన సాగుతున్న సమయంలో ఒక కోర్టుకేసులో ఆయన లండనుకు వెళ్ళవలసి వచ్చింది. అప్పుడే, అంటే 1917 ఆగస్టులో అప్పటి సెక్రటరీ ఆఫ్ స్టేట్ మాంటేగు "బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగమైన భారత దేశంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పరచ డానికి వీలుగా అన్ని పాలనాంశాల్లో భారతీయులకు అధిక ప్రాధాన్యాన్ని వ్వడమే ప్రభుత్వ విధానమని బ్రిటిష్ ప్రభుత్వం తరపున ప్రకటించారు. బ్రిటిష్ ప్రభుత్వ నిజాయితీని నమ్మిన అనీబిసెంటు ఆ ప్రకటనతో ఉద్యమాన్ని ఆపేయగా, ఆ ప్రకటన స్పష్టంగా లేక పోవడంతో, తిలక్ విభేదించగా, ఇద్దరు నాయకులదీ చెరొక దారి కావడంతో హోంరూల్ ఉద్యమం చల్లబడి పోయింది. కానీ ప్రజల్లో తిలక్ రగిలించిన స్ఫూర్తి మాత్రం కొనసాగింది. అందుకే 1920లో ఆగస్టు 1వ తేదీన తిలక్ మరణం తో జాతీయోద్యమం చుక్కాని లేని నావ అవుతుందని చాలా మంది భయపడ్డారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ బ్రెయిన్ డే కార్యక్రమం:

మన గళం, డోన్, : డోన్ రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, డాక్టర్ రాజశేఖర్ లచే సీజనల్ వ్యాధులు, హార్ట్ %ం% బ్రెయిన్ గురించి హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించడమైనది,

22-7-2025 వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా డోన్ రోటరీ ఫౌండేషన్ రాజా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రెసిడెంట్ జింకల కృష్ణ %ం% సెక్రటరీ బలరాం మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు, .ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు జగన్ మోహన్,ఎస్.నాగరాజు, చంద్ర శేఖర్ రెడ్డి, దశరథ రామి రెడ్డి,జి.శివ శంకర్ గౌడ్ మారెళ్ల రాజశేఖరే రెడ్డి, మారెళ్ల లక్ష్మి రెడ్డి,గంగి రెడ్డి మల్లా రెడ్డి, ఎల్ఐసి శంకర్ గౌడ్,రాజయ్య గౌడ్ గౌండ శాలు చిలుక శ్రీని వాసులు మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు కష్టాలు తీరినట్లే.




మన గళం సంజామల : రైతులకు కష్టాలు తీరినట్లే అని ఇఫ్కో డిస్టిక్ మేనేజర్ మధుబాబు మంగళవారం అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా సంజామల మండల కేంద్రం లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతనం గా ఆవిష్కరించిన నానో ఎరువుల ద్రావణాల గురించి రైతులకు వివరించడం జరిగింది.యూరియా పేరు చెప్పగానే ఎవరికైనా బస్తాల్లో ఉండే తెల్లటి గుళికలే గుర్తుకొస్తాయి. వర్షానికి తడిస్తే ఇది కరిగిపోవడం జరుగుతుంది.45 కిలోల బరువుండే యూరియా బస్తాను ఎరువుల దుకాణం నుంచి పొలం వరకు తీసుకెళ్లడం వ్యయప్రయాసలతో కూడుకున్న వ్యవహారం. కానీ ఈ నానో యూరియాతో అలాంటి ఇబ్బందులు లేకుండా 45 కిలోల యూరియాను అర లీటర్ బాటిల్‌లో పట్టేలా చేశారు. 500 ఎంఎల్ నానో యూరియా బాటిల్‌లో 40 వేల పీపీఎంల నైట్రోజన్ ఉంటుంది. లిక్విడ్ యూరియాను నీటిలో కలిపి పిచికారీ చేస్తే సరిపోతుంది. ఈ యూరియాను పత్తి, మొక్కజొన్న తదితర 94 పంటల మీద పిచికారీ చేయవచ్చున్నారు. యూరియా తో పోలిస్తే నానో యూరియా 80% పంట దిగుబడికి దోహదం చేస్తాయి అని అన్నారు. అనంతరం డ్రోన్ ను ఉపయోగించి నానో ఎరువులు మరియు పురుగు మందులు పిచికారి విధానాన్ని రైతులకు మరియు వ్యవసాయ సిబ్బందికి మొక్కజొన్న పంటపై పిచికారి ప్రదర్శన చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి బి జ్యోతి,ఏఈవో, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.




# తోతాపూరి మామిడి రైతులకు తీపికబురు

**– క్వింటాకు రూ.1,490 ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**
**– 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్దతు ధరను చెల్లించనున్నాయి**
**– నేరుగా రైతుల ఖాతాల్లో జమ కానున్న నగదు**
**– ఫలించిన మంత్రి అచ్చెన్నాయుడు కృషి**
**– సీఎం చంద్రబాబు నాయుడు గారికి, మంత్రి అచ్చెన్నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపిన మామిడి రైతులు**

(మనగళం, న్యూస్ నెట్ వర్క్) : తోతాపూరి మామిడి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడిన విషయం తెలిసిందే. ఈ సంవత్సరం అత్యధిక దిగుబడి రావడంతో మామిడి ధర తగ్గుముఖం పట్టింది. ఈ విషయాన్ని ముందే గ్రహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చిత్తూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి రైతులతో, పల్ప్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించారు. దిగుబడి ఎక్కువ ఉండటంతో మామిడి పంటను పల్ప్ ఫ్యాక్టరీలు తక్కువ ధరకు అడుగుతున్నారని తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీ మామిడిని రూ. 8 కొనాలని, రూ. 4 సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుందని తెలిపారు. కేజీ రూ. 12 చొప్పున రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఢీల్లీ పర్యటనకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖ మం త్రి శివరాజ్ సింగ్ చౌహన్ ను కలసి తోతాపూరి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించి సబ్సిడీ నగదులో 50:50 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదును చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మామిడి రైతులకు అండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు: మంత్రి అచ్చెన్నాయుడు అభ్యర్థనను పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం మంగళవారం తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను ప్రకటించింది. 50:50 నిష్పత్తిలో కేంద్రం, ఏపీ రాష్ట్రం మద్ధతు ధరను చెల్లించనున్నాయి. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కానుంది. ఈ విషయం పట్ల తోతాపూరి మామిడి రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన నిలబడిన కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు కి, మంత్రి అచ్చెన్నాయుడు కి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. హర్షం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు: తోతాపూరి మామిడి క్వింటాకు రూ.1,490 ను కేంద్రం ప్రకటించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. మామిడి రైతుల నష్టం రాకూడదని ముందుగానే గ్రహించి కేజీ మామిడిని రూ. 12 లకు కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కేజీ మామిడికి రూ.4 సబ్సిడీ ని అందచేశామని అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే మెరుగైన ధరను మామిడి రైతులకు ఏపీ ప్రభుత్వం అందచేసిందని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన సీఎం చంద్రబాబునాయుడు , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లకు మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు

మనగళం,అమరావతి : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మెప్మా పీడి దుర్గా భాయ్, మాస్టర్ మైండ్స్ అధినేత మట్టుపల్లి మోహన్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన కోసం మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసామన్నారు. గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1400 మంది యువత ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కసరత్తు చేస్తుందని వెల్లడించారు. ఇందుకోసం గుంటూరు జిల్లాలో నాలుగు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పెట్టామన్నారు. దాదాపు 26 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంపెనీలు జాబ్ మేళాలో చెప్పిన ప్యాకేజీ ఒకటి జాయిన్ అయినప్పుడు మరో ప్యాకేజీ చెపుతున్నారని నా దృష్టికి వచ్చిందని, కంపెనీల ప్రతినిధులు ఎవరూ అలాంటి విధానం పాటించవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి సూచించారు.

**– ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్సీ, ఎస్టీ యువతకు పోటీ పరీక్షలపై శిక్షణ**

రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు అంబేడ్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ, విశాఖ, తిరుపతి కేంద్రాల్లో శిక్షణ ఉంటుందని అన్నారు. అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లలో.. వివిధ బ్యాంకుల పీవో పోస్టులకు, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌ఏ), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తామని అన్నారు. అభ్యర్థుల నుంచి త్వరలోనే దరఖాస్తుల స్వీకరణ చేపడతామని ఆయన తెలిపారు.

# మహిళలపై పెరుగుతున్న వేధింపులపై చర్యలు తీసుకోవాలి



మనగళం, నంద్యాల: కర్నూలు జిల్లాలో మహిళలపై పెరుగుతున్న వేధింపులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ రాష్ట్ర చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కు ఐద్వా నాయకురాళ్లు వినతి పత్రం అందజేశారు. జిల్లాలో రోజురోజుకు మహిళల పట్ల దాడులు, దౌర్జన్యాలు, లైంగిక వేధింపులు, హింస పెరుగుతున్నాయని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ నిర్మలమ్మ, ఐద్వ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణమ్మ, అలివేలమ్మ, జిల్లా కోశాధికారి సుజాత తదితరులు కమిషనర్ కు తెలిపారు. ఈ ఘటనలపై పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ముందస్తు నివారణ చర్యలు తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. గోనెగండ్ల మండలం, గంజహళ్లి గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచార ఘటన అత్యంత దుర్మార్గమైనదని చెప్పారు. పెద్దకడుబూరు మండలం కళ్లకుంట గ్రామంలో తన కుమారుడు కులాంతర వివాహం చేసుకున్నాడని ఆ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ చేశారన్నారు. గ్రామం బయట బతుకుతూనే గ్రామంలో ఉన్న తన పొలాన్ని దున్నిద్దామని గ్రామానికి వచ్చిన మహిళను అత్యంత పాసవికంగా లాక్కెళ్ళి గ్రామ నడిబొడ్డున కరెంటు స్తంభానికి కట్టి, గ్రామం లో కరెంటు తీసి బట్టలూడదీసి కొట్టారని కమిషనర్ కు వివరించారు. ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ నైటీలు వేసుకొని స్టడీకి రావాలంటూ వేధించిన పి.ఈ.టికి అందుకు సహకరించిన ప్రిన్సిపల్ వార్డెన్ లకు వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. పగిడ్యాల మండలంలో పసిపిల్లపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటనలో ఇప్పటికీ అమ్మాయి ఆచూకీ ని సైతం కనుక్కోలేక పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌతాళం మండలంలో గవర్నమెంట్ స్కూల్ టీచర్ పైన అత్యాచార ప్రయత్నం చేస్తే స్థానిక మహిళలు ప్రతిఘటించారన్నారు. భావితరాన్ని తయారు చేయాల్సిన ఉపాధ్యాయురాలు నేడు అజ్ఞాతంలోకి వెళ్లిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలా రోజుకోచోట నిత్యకృత్యంలా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని చెప్పారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



మనగళం, నంద్యాల : నంద్యాల నియోజకవర్గ స్థాయి జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా మధు, ప్రధానకార్యదర్శి శివశంకర్రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అబ్రహాం, సహాయకార్యదర్శులు సాయివర్మ, ప్రదీప్, ఉపాధ్యక్షుడు గిరి, కోశాధికారి మిద్దె చార్లెస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మంగళవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని మర్యాధపూర్వకంగా కలిసి ఆయను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... అనునిత్యం వార్తల సేకరణలో ఎంతో బిజీగా జీవితాన్ని గడుపుతున్న జర్నలిస్ట్ లు క్రీడలు కొంత మేర మానసిక ప్రశాంతతను కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తాయని తెలిపారు. క్రీడలు, వ్యాయామం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా ఉండాలని సూచించారు. జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేక అభినందిస్తూ, క్రీడల నిర్వహణకు, తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు రఘునాథరెడ్డి, అలాబకాష్, శివ,మల్లేష్ నాయక్, చోటన్నాసింగ్, నూర్బాష, నిరంజన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచు యువకుడిపై పెద్దపులి దాడి!




మనగళం, ఆత్మకూరు: నంద్యాల జిల్లా కొత్తపల్లి మండల పరిధిలో నల్లమల శివారులోని చదరంపెంట చెంచు గూడేనికి చెందిన పులిచెర్ల అంకన్న అనే యువకుడు పెద్దపులి దాడిలో గాయపడ్డాడు. సోమవారం చెంచు అంకన్న అటవీ 000000సమీపంలో ఉన్న తన పంటపొలానికి వెళ్లాడు. ఆ సమయంలో చెట్లపొదల్లో నక్కి ఉన్న



పెద్దపులి హటాత్తుగా దాడి చేసింది. వెంటనే అప్రమత్తమైన యువకుడు పులి దాడి నుంచి గాయాలతో బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న అటవీ రేంజ్ అధికారులు పులిదాడిలో గాయపడ్డ చెంచు అంకన్నను వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. గూడెం శివారు ప్రాంతంలో పెద్దపులి సంచారంతో గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు.. ఇంటింటికి మంచి ప్రభుత్వం

మన గళండోన్ డోన్ నియోజకవర్గం ఉడుములపాడు, తాటి మన కొత్తూరు, జగదుర్తి గ్రామాంనందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా డోన్ నియోజకవర్గం జయ సూర్య ప్రకాష్ ఆదేశాల మేరకు .నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, ఇతర టీడీపీ ముఖ్య నాయకులు ఇంటింటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయ అని తెలుసుకున్నారు . ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు అనే విషయాలను, భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు సిఎం నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం లో సంక్షేమంలో దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకు ఏడాదికి 34వేల కోట్లు అవుతుందన్నారు. సూపర్ 6 హామీలలో భాగంగా

1) తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు ఇప్పటికే నగదు జమ చేశామన్నారు.

2) దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము.

3) 16,347 ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ ప్రక్రియ తుది అంకానికి చేరింది

4)ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని

5)ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు నగదు వేస్తామన్నారు.

6)రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి, రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలపై గతంలో వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎంతో , ఉప ముఖ్యమంత్రి మంత్రులు, ఎమ్మెల్యేలు ఇల్లు ఇల్లు తిరుగుతున్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీశైలంలో మంగళవారం నాడు ఉచిత యోగా శిక్షణ

మనగళం శ్రీశైలం : స్థానికులు మరియు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం ఈ రోజు (22.07.2025) చంద్రవతి కల్యాణమండపములో నిర్వహించబడింది. రేపు (23.07.2025) కూడా ఈ శిక్షణా కార్యక్రమం కొనసాగుతుంది. వారంలో రెండు రోజులపాటు అనగా ప్రతీ మంగళ, బుధవారాలలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ నెల 1వ తేదీ నుంచి ఈ ఉచిత యోగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడ్డాయి. మనరాష్ట్రంతో పాటు తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో యోగా శిక్షణను ఇచ్చిన ప్రముఖ యోగా గురువు యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం మరియు వారి బృందం, ఒంగోలువారు ఈ శిక్షణను ఇస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముందుగా యోగాచార్య శ్రీ గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం, ఒంగోలువారు మాట్లాడుతూ యోగాప్రాశస్త్యాన్ని వివరించారు. ముందుగా ధ్యానం చేయించారు. తరువాత అందరిచేత సూక్ష్మవ్యాయమాన్ని చేయించడం జరిగింది. అనంతరం మకరాసనం, భుజంగాసనం, శలభాసనం, ఉత్తాన పాదాసనం, అర్ధ హాలాసనం, సేతు బందాసనం, పవనముక్తాసనాలను సాధకులచేత వేయించడం జరిగింది. ఆయా ఆసనాల విశేషాలను, ప్రయోజనాలను వివరిస్తూ యోగాగురువులు ఈ ఆసనాలను చేయించారు. తరువాత ప్రాణాయామం చేయించారు. ఈనాటి శిక్షణా కార్యక్రమానికి మొత్తం 150 మందికి పైగా హాజరవ్వడం జరిగింది. ఆగమ పాఠశాల విద్యార్థులు, శివసేవకులు, స్థానికులు ఈ యోగాశిక్షణలో పాల్గొన్నారు. రేపటి ( 23.07.2025)




శిక్షణా కార్యక్రమములో యోగాచార్యులు మరికొన్ని ఆసనాలను వేయించనున్నారు. కాగా ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ అందరు కూడా ఆరోగ్యంతో పాటు మానసిక ఒత్తిళ్ళు లేకుండా, ఉత్సావంతమైన జీవితాన్ని గడిపేందుకు యోగా శిక్షణను ప్రారంభించామన్నారు. అందరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యోగసాధన చేయాలన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు

- వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు
- త్రాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు
- క్షేత్రపరిధిలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు
- యం. శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి

మనగళం శ్రీశైలం : వర్షాల వలన వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ రోజు (22.07.2025) ఉదయం కార్యాలయంలోని సమావేశమందిరంలో సంబంధిత అధికారులతో కార్యనిర్వహణాధికారి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ వర్షాల వలన వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన ముందు జాగ్రత్తలన్నింటిని తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఎక్కడ కూడా చెత్తాచెదారాలు ఉండకుండా విస్తృత పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. క్షేత్రపరిధిలో ఎక్కడ కూడా వర్షం నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా దోమలు ప్రబలకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా శాస్త్రప్రమాణాలకు అనుగుణంగా నీటిని క్లోరినేషన్ చేస్తుండాలన్నారు. ముఖ్యంగా మంచినీరు కలుషితం కాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రపరిధిలోని మంచినీటి ట్యాంకులన్నింటిని క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. మంచినీటి ట్రీట్ మెంట్ ప్లాంట్ నందు ప్రతీరోజు కూడా టి.డి.ఎస్. తనిఖీ చేయాలన్నారు. దేవస్థానం వైద్యశాలలో అవసరమైన అన్నీ మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అవసరాన్నిబట్టి ఆయా మందుల ఇండెంటులను ముందస్తుగానే వైద్యశాల విభాగాధికారికి అందజేయాలని దేవస్థానం వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో డాక్టర్లను ఆదేశించారు. అదేవిధంగా వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, మరిగించి చల్లార్చిన నీటిని త్రాగడం, ఇళ్ళలోనూ, ఇంటి పరసరాలను నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త పడడంలాంటి అంశాలపై స్థానికులలో అవగాహన కలిగించాలని దేవస్థాన వైద్యులను మరియు ప్రాథమిక ఆరోగ్య వైద్యులను సూచించారు. ఈ విషయమై దేవస్థాన ప్రసార వ్యవస్థ ద్వారా (మైకు ద్వారా) కూడా స్థానికులలో అవగాహన కల్పించనున్నారు. ఈ విషయమై జనులలో అవగాహన కలిగేందుకు క్షేత్రపరిధిలో ప్రధానకూడళ్ళు మరియు ఇతర ప్రదేశాలలో తగు బోర్డులను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ విషయమై కరపత్రముల ద్వారా కూడా ప్రచారం కల్పించాలని శ్రీశైలప్రభవిభాగాన్ని ఆదేశించారు. దేవస్థాన అన్ని విభాగాలు, దేవస్థానం వైద్యశాల సిబ్బంది, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అందరు కూడా సమన్వయంతో విధులు నిర్వర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సమాచారవినిమయం కోసం దేవస్థానం సంబంధిత విభాగాల అధికారులు, దేవస్థానం వైద్యశాల వైద్యులు మరియు సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, స్థానిక ఆయుర్వేద వైద్యాధికారి మరియు సిబ్బందికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని దేవస్థానం ఐ.టి. విభాగాన్ని ఆదేశించారు. విధినిర్వహణలో పరస్పర సమన్వయం కోసం ఈ వాట్సాప్ గ్రూపును వినియోగించుకోవచ్చునని అన్నారు. సమావేశంలో దేవస్థానం డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు యం.నరసింహారెడ్డి, అన్ని విభాగాల సహాయ కార్యనిర్వహణాధికారులు, ప్రజాసంబంధాల అధికారి, సంబంధిత విభాగాల పర్యవేక్షకులు, దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న అపోలో వైద్యులు డా. పవన్కుమార్రెడ్డి, డా. అనురాగ్ రెడ్డి, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డా. శ్రీవాణి, స్థానిక ఆయుర్వేద వైద్యులు డా. స్వరూప సంబంధింత దేవస్థానం సిబ్బంది, ప్రాథమిక ఆర్యోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (21.07.2025) శ్రీ అక్షయనృత్యాలయం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, శివాష్టకం, మార్కండేయస్తోత్రం,




అయిగిరినందిని తదితర గీతాలకు, స్తోత్రాలకు తేజస్విని, నిత్య, స్నిగ్ధ, క్షేత్ర, వైష్ణవి, శ్రీకీర్తి తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు



ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

బుధవారం
23 - 07 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## శ్రీశైలంలోని పంచమఠా లలో లోక కల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు

మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (21.07.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం,



భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

## కేఎన్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు సదుపాయాలు కల్పిస్తాం



మనగళం, నంద్యాల: నగరంలోని కేఎన్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెరుగైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. మంగళవారం స్థానిక కాదర్బాద్ నరశింగరావ్ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాల, తెలుగు తల్లి ఉద్యానవనాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధిలో భాగంగా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా పాఠశాలకు డ్రైనేజ్ వసతి కల్పించడం, ప్రహరీ ఎత్తు పెంపు, పురుషులకు, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా పాఠశాల ఆవరణంలో పేరుకుపోయిన మట్టి దిబ్బలను నెల రోజులలోపు తొలగించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం


మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు22.07.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో



శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (22.07.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలు వీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలు వీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి



ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద నీరు

మనగలం : జలాశయం 1 గేటు 10 అడుగులు మేర ఎత్తివేత ఈ సంవత్సరంలో రెండోసారి శ్రీశైలం జలాశయం గేట్ల ఎత్తిన అధికారులు

జూరాల జలాశయం..49,212 క్యూసెక్కులు

సుంకేసుల..39,411

క్యూసెక్కులు

ఇన్ ఫ్లో : 88,623 క్యూసెక్కులు

ఔట్ ఫ్లో : 94,663 క్యూసెక్కులు

పూర్తి స్దాయి నీటి మట్టం 885 అడుగులు

ప్రస్తుతం : 883.70 అడుగులు

పూర్తిస్థాయి నీటి నిల్వ : 215.8070 టీఎంసీలు

ప్రస్తుతం : 208.2841 టీఎంసీలు

కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి



## శ్రీ శ్రీశైలం లోని నందీశ్వరస్వామికి విశేషపూజ





మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు %ళి%22.07.2025) మంగళవారం మరియు త్రయోదశిని పురస్కరించుకుని ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

## కోడుమూరు మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్తి పంటల పరిశీలన




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో మంగళవారం నంద్యాల, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎ. రామకృ ష్ణా రావ్, కోడుమూరు, మండల వ్యవసాయ అధికారి, ఎన్. రవి ప్రకాశ్ సంయుక్తంగా కలిసి కోడుమూరు మండలంలోని కళ్ళపర్రి గ్రామం లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా డా. ఎ. రామకృష్ణా రావ్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మాట్లాడుతూ పత్తి కంది మరియు మొక్కజొన్న లో ఆశించే పురుగులు మరియు నివారణ గురించి రైతులకు వివరించారు. ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చు పురుగులు (పేనుబంక పురుగులు) ఆశించి నష్టం కలుగ చేస్తున్నట్లు గమనించడం జరిగిందని రసం పీల్చే పురుగులు నివారణ కోసం రైతులు ఈ క్రింది నివారణ చర్యలు చేపట్టాలని డా. ఎ . రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ రైతులకు సూచించారు రసం పీల్చుపురుగుల నివారణకు గాను ఎకరానికి వేపనూనె 10000%జూజూఎ%: 200 మి. లి. కలిపి పిచికారీ చేసుకోవాలని మరియు ఎకరానికి 25 పసుపు, 25 నీలి రంగు జిగురు అట్టలను పొలంలో పెట్టుకోవాలి.అవసరాన్ని బట్టి రసాయన పురుగుమందులయిన ఎకరానికి ఆసిఫేట్: 300 గ్రా ఇమిడాక్లోప్రిడ్: 80 మి.లీ లేదా ఎసిటామిప్రిడ్: 40గ్రా లేదా దయోమిథాక్జమ్: 40గ్రా కలిపి పిచికారీ చెసు కోవలెను ఈ సందర్భంగా రైతులకు వారు వివరించారు అలాగే మెగ్నీషియం దాతు లోప నివారణకు గాను ఎకరానికి 2 కేజీలు మెగ్నీషియం సల్ఫేట్ 200 లీటర్ల నీటి లో కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించడం జరిగింది గులాబీ రంగు పురుగు నివారణకు గాను లింగా కర్షక బట్టలు ఏకరాని 10 చెప్పున పెట్టుకోవాలని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో "కళ్ళపర్రి" 'రైతు సేవ కేంద్రాల' వి.ఎ.ఎ, వెంకటేష్ గౌడ్, ఎ.ఇ.ఒ., లక్ష్మీనారాయణ, మరియు అభ్యుదయ రైతులు స్థానికులు పాల్గొనడం జరిగింది

# కేశఖండన మహోత్సవానికి హాజరైన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర



(మన గళం,కర్నూలు రూరల్) : కర్నూలు నగర శివార్లలోని వెంకాయపల్లెలో ఉన్న ఎల్లమ్మ దేవస్థానంలో జరిగిన కేశఖండన మహోత్సవానికి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర హాజరయ్యారు. మంగళవారం సివిల్ ఇంజనీర్ గోపాల్ కుమార్తె కేశఖండన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భాజపా యువ నేత నగరూరు రాఘవేంద్ర కు గోపాల్ కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువా కప్పి, ఘనంగా స్వాగతించారు. అనంతరం నేత రాఘవేంద్ర గోపాల్ కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుమన్ టీవీ ఇంఛార్జ్ ఎన్.జి.కిరణ్, హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ ఇంఛార్జ్ వేముల శివప్రసాద్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కాటం సాయి కుమార్, సీనియర్ వీడియో ఎడిటర్ మదనపల్లె రామాజంనేయులు, సీనియర్ కెమెరామెన్ నాగేంద్ర, సివిల్ ఇంజనీర్ శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# యూకో బ్యాంక్ లాభం రూ.607 కోట్లు

మన గళం :ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో రూ.607 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్జించిన రూ.551 కోట్లతో పోల్చితే లాభం 10.16% పెరిగింది. బలమైన రుణ వృద్ధితో పాటు ఆస్తుల నాణ్యత మెరుగుపడడం ఇందుకు దోహదపడినట్టు బ్యాంక్ తెలిపింది. ఇటు వడ్డీ ఆదాయం, అటు వడ్డీయేతర ఆదాయం కూడా పెరిగాయని బ్యాంక్ ఎండీ, సీఈఓ అశ్వినీ కుమార్ తెలిపారు. రుణాలపై ఆర్జించిన వడ్డీ ఆదాయమే రూ.6,000 కోట్ల నుంచి రూ.6,400 కోట్లకు పెరిగిందన్నారు. దీనికి తోడు నిర్వహణా వ్యయా లు 4% మాత్రమే పెరగడం లాభదాయకత పెరుగుదలకు దోహదపడిందని తెలిపారు. అయితే రుణాలపై వడ్డీ సవరణ ముందస్తుగానే ప్రకటించిన కారణంగా నికర వడ్డీ మార్జిన్ (ఎన్‌ఐఎం) గతంలో అంచనా వేసిన 3-3.10% నుంచి 2.9-3 శాతానికి తగ్గవచ్చని ఆయన చెప్పారు. జూన్ త్రైమాసికంలో ఎన్‌ఐఎం 2.96 శాతంగా ఉన్నట్టు తెలిపారు. జూన్ 30 నాటికి బ్యాంక్ మొత్తం వ్యాపారం 13.51% వృద్ధితో రూ.5,23,736 కోట్లకు పెరగగా, రుణాలు 16.48% వృద్ధితో రూ.2,25,101 కోట్లకు, డిపాజిట్లు 11.37% వృద్ధితో రూ.2,98,635 కోట్లకు చేరాయని పేర్కొంది. ఈ కాలంలో స్థూల మొండి బకాయిలు (ఎన్‌పీఏ) 3.32% నుంచి 2.63 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు కూడా 0.78% నుంచి 0.45 శాతానికి తగ్గాయి.



# 'రాజు గాని సవాల్' రిలీజ్‌కి రెడీ

మన గళం లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి జంటగా నటిస్తున్న సినిమా 'రాజు గాని సవాల్'. లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ, దర్శకత్వం వహించారు. రక్షా బంధన్ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు భరత్ భూషణ్, ప్రొడ్యూసర్స్ దామోదర ప్రసాద్, టి. రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్, గీత రచయిత గోరటి వెంకన్న, నటుడు డా.భద్రం ముఖ్య అతిథులుగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు, నిర్మాత, హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ, 'మా మూవీ ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన పెద్దలు అందరికీ థ్యాంక్స్. ఇలాంటి పెద్దల మధ్య నా మూవీ ఈవెంట్ జరుపుకోవాలని కొన్నేళ్లుగా కలగం టున్నాను. అది ఈ రోజు నెరవేరడం హ్యాపీగా ఉంది. మా జీవితాల్లో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్‌ను ఆధారంగా చేసుకుని రూపొందించిన చిత్రమిది. సహజంగా ఉండేందుకు కవాడిగూడ రియల్ లొకేషన్స్‌లో షూటింగ్ చేశాం. మధ్య తరగతి వారి జీవితంలో ఎన్నో సవాళ్లు ఉంటాయి. అలాంటి సందర్భంలో ఒక పెద్ద సమస్య ఎదురైతే ఆ మిడిల్ క్లాస్ పర్సన్ ఎలా ఎదుర్కొన్నాడు అనేది ఈ చిత్రంలో చూస్తారు. ఫ్యామిలీ బాండింగ్స్, స్నేహితుల మధ్య ఉండే అనుబంధాలను ఆకట్టుకునేలా తెరకెక్కించాం. సినిమా టెక్నికల్‌గా క్వాలిటీగా ఉండాలని టాప్ టెక్నీషియన్స్‌ను పెట్టుకున్నాం. యశ్వంత్ నాగ్ మ్యూజిక్‌లో రామ్ మిరియాల, అనురాగ్ కులకర్ణి, గోరటి వెంకన్న వంటి సింగర్స్ సాంగ్స్ పాడారు. ఈ సినిమా చూసి బాపిరాజు క్లాసికల్ మ్యూజికల్ హిట్ అవుతుందనటం హ్యాపీగా ఉంది' అని అన్నారు.




# మెప్పించే భిన్న కాన్సెప్ట్

మన గళం తోట శ్రీకాంత్ కుమార్ రచన, దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'థ్యాంక్యూ డియర్'. మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మిస్తున్నారు. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్య పాత్రల్లో నటించారు. ఇటీవల డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేసిన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా సోమవారం ఈ చిత్రంలోని తొలి గీతం 'చిక్కక చిక్కిన గుమ్మ'ను హీరో మంచు మనోజ్ లాంచ్ చేశారు. ఈ పాటను నిర్మాత బాలాజీ రెడ్డి స్వయంగా రాయగా, శ్రీచరణ్ ఈ పాటకు తన స్వరాన్ని జోడించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ,'ఈ సినిమాలోని తొలి పాటను నేను విడుదల చేయడం సంతోషకరంగా ఉంది. ఈ చిత్రం గొప్ప విజయం సాధిం చాలని ఆశిస్తున్నా' అని అన్నారు. 'మాకు సపోర్ట్‌గా నిలిచిన మనోజ్‌కి ధన్యవాదాలు. సినిమా కూడా మంచి హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాత బాలాజీ రెడ్డి చెప్పారు.'ఈ పాటని మనోజ్ బాగా ఎంజారు చేశారు' అని సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ అన్నారు. లైన్ ప్రొడ్యూసర్ పునీత్ మాట్లాడుతూ, 'మనోజ్ రిలీజ్ చేసిన మా తొలి ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. పాట మాదిరిగానే సినిమా కూడా హిట్ అవుతుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.

# 'పెద్ది' కోసం కొత్త అవతార్‌లో..

మన గళం : గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 'పెద్ది' కోసం కష్టపడి పనిచేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్- ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్ఠాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌తో దేశవ్యాప్తంగా భారీ అంచనాలను సృష్టించింది. ఈ చిత్రం కీలకమైన, సుదీర్ఘమైన షెడ్యూల్ మంగళవారం ప్రారంభం కానుంది. ఈ కీలకమైన ఫేజ్ కి ముందు రామ్ చరణ్ ఈ పాత్ర కోసం కొత్త అవతార్‌లోకి మారారు. పవర్‌ఫుల్ లుక్‌కి ఫిట్ అవడానికి ఫిజికల్‌గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. వరుసగా కసరత్తులు చేస్తూ శరీరాన్ని దృఢంగా తీర్చిదిద్దుకున్నారు. జిమ్‌లో తీసిన ఫోటో చూస్తే.. రగ్డ్ బీర్డ్, ముడివేసి వేసిన జుట్టు, దృఢమైన శరీరంతో లుక్ అదిరిపోయింది. ఈ మార్పు కేవలం లుక్ కోసమే కాదు, పాత్రపై అతని అంకితభావానికి నిదర్శనం. గ్రీక్ గాడ్ లా కనిపిస్తున్న చరణ్ రెగ్యులర్ మోడ్ వదిలేసి బీస్ట్ మోడ్‌లోకి ఫుల్ గా మారిపోయాడు. చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ చిత్రం నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ కూడా ఇటీవల అతని పుట్టినరోజున విడుదలైంది. ఈ చిత్రంలో జాన్వి కపూర్ కథానాయికగా నటించగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్.రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత మాస్ట్రో ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.



# పోస్టర్‌పై అమ్మాయి బొమ్మ కనిపిస్తే థియేటర్‌కు రారు..



మన గళంలేడీ ఓరియెంటెడ్ సినిమాలకు థియేటర్లు ఇవ్వట్లేదా..? కనీసం ఓటిటి రేట్ కూడా ఇవ్వట్లేదా..? డిజిటల్ సంస్థలు పట్టించుకోవట్లేదా..? నిర్మాతలు కూడా లేడీ ఓరియెంటెడ్ అంటే వెనకడుగు వేస్తున్నారా..? ఈ డౌట్స్ అన్నీ ఇప్పుడెందుకు వచ్చాయబ్బా అనుకుంటున్నారా..? అయితే అనుపమ పరమేశ్వరన్ చేసిన ఈ కామెంట్స్ వినండి మీరే. పోస్టర్‌పై అమ్మాయి బొమ్మ కనిపిస్తే థియేటర్‌కు ఆడియన్స్ రారు.. స్క్రీన్స్ ఇవ్వరు.. ఓటిటి వాళ్లు కూడా పట్టించుకోరు అంటూ హార్ష్ రియాలిటీపై ఓపెన్ అయ్యారు ఈ బ్యూటీ. పరదా సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌లో అనుపమ చేసిన ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయిప్పుడు. టిల్లు స్క్వేర్ తర్వాత తెలుగులో మళ్లీ ఈమె సినిమా చేయలేదు.. తమిళ, మలయాళంలో బిజీ అయిపోయారు. తాజాగా ఈమె నటిస్తున్న పరదా విడుదలకు సిద్ధమైంది. నిజం చెప్పాలంటే ఈ సినిమా ఎప్పట్నుంచో రెడీగానే ఉంది.. కాకపోతే థియేటర్స్ దొరకట్లేదు.. రిలీజ్ డేట్ కూడా దొరకట్లేదు.. ఇదే విషయాన్ని ధైర్యంగా చెప్పారు అనుపమ. ఆగస్ట్ 22న పరదా విడుదల కానుంది. సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రెగుల దర్శకుడు. అనుపమ కామెంట్స్‌తో ఇండస్ట్రీలో లేడీ ఓరియెంటెడ్ సినిమాల పరిస్థితి ఎంత దారుణంగా ఉందనేది అర్థమవుతుంది. అయితే కథ బలంగా ఉంటే.. ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు కూడా రప్ఫాడించిన సందర్భాలు చాలా ఉన్నాయి. మరి పరదా ఏం చేస్తుందో చూడాలిక.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310